శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# నిజమే చెప్పని నిజాయితీపరుడు కాకాణి



**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రఖజానాకి రూ.1000కోట్ల సమకూర్చే ముత్తుకూరులో ఉన్న కృష్ణపట్నంపోర్టు తరలిపోతుండడం నిజమని, అయితే అసలు నిజాలే చెప్పని నిజాయితీపరుడైన వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇప్పుడు కూడా అవే మాటలు చెపుతూ పోర్టు తరలిపోవడానికి కారకుడు అవుతున్నాడని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు. శనివారం నగరంలోని ఎస్వీజిఎస్ కళాశాల మైదానంలో జరిగే రా కదలి రా బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నుండి పోర్టు తమిళనాడులో ఉన్న అదానిపోర్టులకు తరలించేందుకు ఇప్పటికే కృష్ణపట్నంపోర్టుకు కూడా యజమాని అయిన అదాని సంస్థ నిర్ణయం తీసుకుని, వివిధ కంపెనీలకు ఈ మెయిల్స్‌ద్వారా తెలియచేసిందన్నారు. గత ప్రభుత్వంలో ఏడాదికి 7,8 లక్షలకుపైగా కంటైనర్లు పోర్టుకి వచ్చేవని, ఈ ప్రభుత్వం రావడంతో మొదటి, రెండు ఏడాదుల్లో ఆసంఖ్య లక్షకు పడిపోయిందని సోమిరెడ్డి అన్నాడు. ఆ తరువాత ఆసంఖ్య నేడు గోవర్ధన్‌రెడ్డి ప్రవేశంతో లక్షకు చేరుకుందన్నాడు. దానికి ప్రధాన కారణం కాకాణి అక్రమవసూళ్ళేనని పేర్కొన్నాడు. పోర్టులో ఒక్కో కంటైనర్‌కు పోర్టు యాజమాన్యానికి ఖర్చులుపోను కేవలం రూ.500మాత్రమే మిగులుతుందని, అలాంటిది స్థానిక వైసీపీ నేత మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ద్వారా కాకాణి ఏర్పాటుచేసిన ప్రైవేటు చెక్‌పోస్టుతో ఒక్కో కంటైనర్‌కి రూ.2వేలు చెల్లించాల్సి రావడంతో ఆయా కంటైనర్లను దిగుమతి చేసుకునే సంస్థలు, రవాణా సంస్థలు ఈమాఫియా ముఠాలదోపిడీకి భయపడి పోర్టుద్వారా తమ సామాగ్రిని తెప్పించుకోవడం మానేయడంతో ఇప్పుడు కంటైనర్ పోర్టు పక్కరాష్ట్రానికి తరలిపోయే పరిస్థితి ఏర్పడిందన్నాడు. రాష్ట్రఖజానాకి రూ.1000కోట్లు ట్యాక్స్‌రూపంలో ఆదాయం సమకూర్చడమే కాకుండా, ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 20వేల కుటుంబాలకుపైగా ఉపాధి కల్పిస్తున్న ఈ కంటైనర్‌పోర్టు తరలింపుపై, అవినీతిపరుడైన కాకాణి నాలుగురోజులుగా నంగనాచి కబుర్లుచెపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని మండిపడ్డాడు. ఈ దోపిడాల్లో సీఎం జగన్‌కి వాటా లేకుండాఉంటే, వెంటనే కాకాణిని మంత్రివర్గం నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశాడు. లేదంటే ఇందులో జగన్‌కి కూడా వాటా ఉందని భావించాల్సి వస్తుందన్నాడు. ఎన్నో పోర్టులకు అధిపతి అయిన అదాని పెద్దమనస్సుతో తన పలుకుడిని ఉపయోగించి ఇక్కడి అక్రమార్కుల అటకట్టించి కంటైనర్‌పోర్టును కృష్ణపట్నంలోనే ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తిచేశాడు. కాకాణి పోర్టులో బల్క్ దిగుమతుల పెరిగాయంటూ కల్లబొల్లి మాటలు చెపుతున్నాడని, బల్క్ దిగుమతులు వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీలేదని చంద్రమోహన్‌రెడ్డి చెప్పాడు. బూడిద, బొగ్గు, బల్క్ దిగుమతులు పెరిగితే ముత్తుకూరు మండలం బూడిదమయం అయిపోయి ప్రజలు భారీగా రోగాలబారినపడతారని వివరించాడు. ఇలాంటి ప్రమాదకరమైన బల్క్ దిగుమతులను ప్రోత్సాహించే కాకాణిని స్థానిక ప్రజలు తరిమికొట్టాలని సోమిరెడ్డి పిలుపునిచ్చాడు. ఈ నెల 29,30తారీఖుల్లో బీజేపీ, జనసేన, సీపీఐ, సిపీఎం పార్టీలతో కలిసి అఖిలపక్షం ఆధ్వర్యంలో కృష్ణపట్నంపోర్టు కంటైనర్ తరలింపును అడ్డుకుంటామని ఆయన హెచ్చరించాడు.

**హెలిప్యాడ్‌ని పరిశీలించిన అబ్దుల్, రామనారాయణరెడ్డి**

రా కదలి రా బహిరంగసభకు నేటి ఉదయం నగరానికి రానున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కనుపర్తిపాడు పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడ నుంచి నేరుగా నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న సభాస్థలికి చేరుకుంటారు. ఈ హెలిప్యాడ్‌కు సంబంధించిన ఏర్పాట్లను మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి అబ్దుల్‌అజీజ్‌లు శనివారం పరిశీలించారు.

**ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదు**

రా కదలి రా బహిరంగసభలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సూచించాడు. శనివారం సాయంత్రం నగరంలోని వేణుగోపాలస్వామి క్రీడా మైదానానికి నారాయణ దగ్గర ఉండి ఏర్పాట్లను పరిశీలించాడు. ఆయనతోపాటు ముప్పాళ్ళ విజేతరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు ఉన్నారు.

**సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతలు**

తెలుగుదేశం పార్టీ నేతలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రా కదలి రా బహిరంగసభ, నగరంలోని శ్రీవేణు గోపాలస్వామి కాలేజీ ప్రాంగణంలో, ఆదివారం జరగనున్న సభకు ముఖ్యఅతిథిగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రానున్న తరుణంలో ఆ ఏర్పాట్లను శనివారం టీడీపీ నేతలు, జనసేన పార్టీల నాయకులు కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభను రాష్ట్రంలోనే కనివినీ ఎరుగనిరీతిలో నిర్వహిస్తున్నామన్నారు. సభకు లక్షమంది రానున్నారని జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నాడు. సభను విజయవంతం చేసేందుకు జిల్లాలోని టీడీపీ, జనసేన శ్రేణులు భారీఎత్తున రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, మాజీఎమ్మెల్యేలు పాశం సునీల్‌కుమార్, కంభం విజయరామిరెడ్డి, కోవూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, బొజ్జల సుధీర్‌రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, జన్ని రమణయ్య, ముప్పాళ్ళ విజేతరెడ్డి, దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, తాళ్ళపాక అనూరాధ, పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, పనబాక భూలక్ష్మి, షేక్ కరీముల్లా, దొడ్డపనేని రాజానాయుడు, పఠాన్ సాబిర్‌ఖాన్, మామిడాల మధు, నన్నేసాహెబ్, షేక్ ఆలియా, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు పొలిమేరల్లో పీసీసీ చీఫ్ షర్మిలకు ఘన స్వాగతం



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిలకు శనివారం సాయంత్రం కోవూరు పొలిమేరల్లో జాతీయ రహదారి నెల్లూరు గ్రాండ్ హోటల్ సమీపంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నేత చేవూరు శ్రీధర్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా షర్మిల కార్‌లో నుంచి దిగి అందరికీ చేతులు జోడించి నమస్కారాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరి షర్మిల జిందాబాద్.. కాబోయే ప్రధాని రాహుల్, దేవకుమార్‌రెడ్డి జిందాబాద్, శ్రీధర్‌రెడ్డి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే చర్యలు తప్పవు



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి27,ప్రభాతవార్త** సచివాలయాల తనిఖీలో భాగంగా శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ స్థానిక బాలాజీనగర్,రంగనాయకులపేట నందు గల రామాలయం వీధి,బాలాజీ నగర్1,ఇసుకడొంక,గోపురము వీధి సచివాలయాలను తనిఖీ చేశారు.అందులో భాగంగా రామాలయం వీధి,బాలాజీనగర్1,పనిచేస్తున్న పరిపాలనా కార్యదర్శులకు,వాలంటీర్లకు ఎక్సిక్యూటివ్ అథారిటీ వారు నిర్ధేశించిన లక్ష్యాలను సాధించుటలో,విధుల నిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించి,వ్యవహరించుట,రికార్డులను సక్రమంగా ఉంచుట నిర్లక్ష్యం ప్రదర్శించుటలో కారణంచేత వారికి షోకాజు నోటీసులు జారీ చేశామని కమిషనర్ సంబంధింత అధికారులకు ఆదేశించారు.

# కుష్ఠు, టీడీ కేంద్రాలను పరిశీలించిన డీఎంహెచ్‌ఓ



**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని కుష్ఠువ్యాధి, టీడీ కేంద్రాలను శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి మల్లి పెంచలయ్య,డిఎల్‌ఏటిబి అధికారులు పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కుష్ఠు, టీడీ సేవలపై సిబ్బందికి కుష్ఠువ్యాది.గ్రస్తులకు పునర్నిర్మాణ శస్త్రచికిత్స, 5 జిల్లాలకు డ్రగ్‌సెన్సిటివ్ పరీక్షలు, రోగుల సేవల్లో డ్రగ్‌రెసిస్టెంట్ టీబీకోసం ఉచితసేవల గురించి వారికి వివరించాడు.ఎస్ సతీష్, మెడికల్ అధికారి డాక్టర్ ఐ శాంతి, డాక్టర్ నవీన్, డాక్టర్ కిషోర్, పి గిరిప్రసాద్, పీటర్, షంషుద్దీన్, వేణుగోపాల్, నరసింహులు, కె కిరణ్, వి వినయ్, శోభారాణి, కెఎం రావు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ సీఎం జగనే అంటున్న మహిళలు



**పొదలకూరు జనవరి 27 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో వైసిపి విజయం తధ్యమని మళ్లి సిఎం జగన్‌మోహన్‌రెడ్డే అని ఎంపి మహిళలు తేల్చి చెబుతున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. పొదలకూరు పట్టణంలోని రాం నగర్ సెంటర్‌లో 4.3 లక్షల రూపాయాల వ్యయంతో నూతనంగా నేర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించేందుకు శనివారం ఆయన పట్టణానికి చేరారు. సచివాలయ ప్రారంబోత్సవం అనంతరం 23.94 లక్షల రూపాయాలతో నేర్మించిన రైతు భరోసా భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ది పరుగులు తీస్తుందని సంక్షేమపథకాలకు విశేష ఆదరణ లభించిందని అన్నారు. ఒక్క పొదలకూరు పంచాయితీలో 73 కోట్లా 35 లక్షలా 79 వేల రూపాయాల ఖర్చుతో అభివృద్ది కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆరునూరు అయినా 2024 ఎన్నికలలో వైసిపి విజయం తధ్యమని ఓటర్ల ప్రతిస్పందన స్పష్టంగా అర్ధమౌతుందని తెలిపారు. మండలపరిషత్ కార్యాలయంలో ఆయన లబ్దిదారులకు 4 వ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణి చేశారు.ఈ సమావేశానికి హాజరైన మహిళలను చూసి రాబోయే రోజులలో మహిళలు ఏవిదంగా ఆలోచనా తీరు మారిందో ప్రతి పక్షాలకు అర్ధమౌతాయని మహిళా ప్రతి స్పందన ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు. ఏపిలో మళ్ళి జగన్‌మోహన్‌రెడ్డిని సిఎం చేస్తామని మహిళలు కంకణం కట్టుకొని నిర్ణయానికి వచ్చారని ఆయన తెలిపారు. మండల ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గోన్నారు.

**ఎన్నికల సర్వేలో సర్వేపల్లిలో వైకాపా ప్రభంజనం**

ఎన్నో రకాల సర్వేలలో ఎన్నికలపై అనేక రకాల సర్వే రిపోర్టులు ఇచ్చారని నెల్లూరు జిల్లాలో సర్వేపల్లిని మాత్రం వైకాపా ప్రభంజనం అంటు ఎటు జడ్ సర్వేలు వైసిపి విజయం కాకాణి గెలుపు తథ్యం అని నిగ్గు తేల్చాయని ఇది అందరికి తెలిసిన విషయమేనని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కున్నారు. పొదలకూరులో సచివాయలం, ఆసరా కార్యక్రమంలో పాల్గోనేందుకు వచ్చిన ఆయన సమావేశంలో మాట్లాడుతు రాష్ట్రంలో వైసిపికి ప్రజలు ఎలా బ్రహ్మారథం పడుతున్నారో అలాగే సర్వేపల్లిలో ప్రజలు తిరుగులేని విజయాన్ని అందించేందుకు సిద్దమైయ్యారని అన్నారు. ఇందుకు కారణం వైసిపిలో వలసలు వరుస క్రమంగా పోటుఎత్తుతున్నారని అన్నారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి పేరు చెబితే ఆయన సరితూగడు అని తేల్చిపారేశారని చెప్పారు.మండల కేంద్రంలోని కె ఆర్‌ఆర్ నగర్‌కు చెందిన మేస్త్రీ గోపాల్ ఆద్వర్యంలో మంత్రి కాకాణి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి 25 కుటుంబాలు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు కూడ కాకాణి నిత్యం ప్రజలలో ఉంటు జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమాలు ప్రాంతాల అభివృద్ది కోసం కాకాణి పోరాడుతున్న తత్త్వం చేసి తాము పార్టీలో చేరామని సగర్వంగా చెప్పుకునేదానికి మేము సిద్దంగా ఉన్నామని అన్నారు. సర్వేపల్లిలో కాకాణి విజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరని ప్రస్తుతం నియోజకవర్గంలో కాకాణి మెజార్టీపైనే గణాంకాలు వేసుకుంటున్నారని ఇదికాకాణి కృషి గొప్పతనమని వారు వ్యాఖ్యానించారు.

# మహిళల ఆర్ధికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**కోవూరు,జనవరి 27 ప్రభాతవార్త** జిల్లాలో పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారి అభివృద్ధి కొరకు అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని రుక్మిణీ కళ్యాణ మండపంలో శనివారం నాల్గవ విడత ఆసరా నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసే ప్రతి పథకాన్ని మహిళల పేరు మీదే అందజేస్తుందని, మహిళలు కూడా ప్రభుత్వం ఇస్తున్న సాకారాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పొదుపు మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వస్తువులతో పొదుపు గ్రూపులు దృష్టి పెడితే వారి ఆర్థికాభివృద్ధి ఘననీయంగా పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు.

జాయింట్ కలెక్టర్‌గా జిల్లాలో సంతృప్తి కరమైన సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసే జీవోలను సక్రమంగా అమలు చేసేలా దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డితో కలిసి కోవూరు సంఘమిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొదుపు గ్రూపుల స్టాల్స్‌ను వారు నిశితంగా పరిశీలించారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను కొంతమంది చీరలు, పొట్టేళ్ల వ్యాపారం, ఎండు చేపల వ్యాపారం, మజాయిక్ క్లీనింగ్ పరికరాలు ఏర్పాటు, అగరబత్తీలు, తదితర ఉత్పత్తుల స్టాల్స్‌ను వీరు పరిశీలించి మహిళలతో ముఖాముఖి చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌ను కోవూరు సంఘమిత్ర ఆధ్వర్యంలో శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ విజయకుమార్, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, ఏరియా కోఆర్డినేటర్ లలిత, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, ఏపీఎం వెంకటస్వామి, డీఎల్‌డీప డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నేతలు విజయకుమార్, జగన్, రమణారెడ్డి, గాజుల మల్లికార్జున్‌రావు, అల్లం రాజా, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, సంఘమిత్ర పాలకవర్గం, సీసీలు రాము, సౌరీ, వసంత, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల్ని ప్రశాంత వాతావరణంలో జరిపేలా చర్యలు



**కావలి, జనవరి 27 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ పటిష్టమైన చర్యలు చేపడుతుందని గుంటూరు రేంజ్ ఐజి పాల్‌రాజ్ తెలిపారు. శనివారం కావలి డిఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ఐజి పాల్‌రాజ్ మీడియాతో మాట్లాడారు. మన రాష్ట్రంలో మద్యం, నగదు చొరబడకుండా గట్టి చర్యలు చేపడుతున్నామన్నారు. 22 అంతర్రాతీయ చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలలో ఫ్యాక్షన్లు, కుల ఘర్షణలు, రౌడీయిజం వున్న వాటిని గుర్తించామన్నారు. రౌడీషీటర్లు, సంఘవిద్రోహ శక్తులపై పోలీస్ నిఘా వుంటుందన్నారు. కొత్తగా చోటుచేసుకునే సమస్యాత్మక గ్రామాలపై కూడా వుంచామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా కాకుండా గట్టి చర్యలు చేపట్టామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ బందోబస్తు వుంటుందన్నారు. ఎక్కడ పోలీస్ అవసరమవుతుందో అక్కడ ఎక్కువ మంది పోలీసులను నియమించడం జరుగుతుందన్నారు. బెల్ట్‌షాపులపై సెబ్ బృందంతో పాటు పోలీస్ నిఘా కూడా వుంటుందన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా పోలీస్ తమవంతు పాత్ర పోషిస్తుందన్నారు. అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామన్నారు. ప్రజలకు పోలీసులంటే నమ్మకం కలిగించేలా పనితీరు వుండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. పోలీసులను చూస్తే ప్రజలు భయపడకూడదన్నారు. రౌడీలు, సంఘ విద్రోహ శక్తులు, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారికి పోలీసులంటే దడపుట్టించాలన్నారు.ఎన్నికలను పురస్కరించుకుని రౌడీలను, సంఘవిద్రోహశక్తుల్ని బెండోవర్ చేసి అవసరమైతు పిడి యాక్టు కూడా పెడతామన్నారు. ఐజి వెంట అడిషినల్ ఎస్పీ సౌజన్య, కావలి డిఎస్పీ వెంకట రమణ, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు రాజేష్, శ్రీనివాసరావుగౌడ్, శ్రీనివాసరావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని డివిజన్లలో పటిష్టంగా దోమల నివారణకు చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి27,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని రూరల్ నియోజకవర్గంలో 33వ డివిజన్ వెంగళ్‌రావునగర్,నేతాజీ నగర్ ప్రాంతాల్లో దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మేయర్ స్రవంతిజయవర్ధన్ అధికారులకు ఆదేశించారు.స్థానిక 33వ డివిజన్‌లో 6వ వీధిలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను మేయర్ శనివారం పర్యవేక్షించి డ్రైన్ల కాలువల్లో అయిల్ బాల్స్‌ను ప్రత్యక్షంగా వేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా అన్ని డ్రైను కాలువల్లో లార్వా దశలోని దోమల నివారణకై ఆయిల్ బాల్స్ వేసి,మలాథిన్ మందునుపిచికారీ చేయాలని సూచించారు.పెరిగిన దోమల నివారణకై క్రమం తప్పకుండా ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గత ఏడాది డిశంబర్‌లో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో డివిజన్లోని డ్రైను కాలువల్లో వరద ప్రవాహాన్ని ఎక్కువగా ఉండటాన్ని గమనించామని,తుఫాను పరిస్థితులు తట్టుకునేలా డ్రైను కాలువలకు సపోర్టింగ్ గోడలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గతంలోనే ఆదేశించామని తెలిపారు.ప్రస్తుతం అందుకు తగిన విధంగా అవసరమైన నిర్మాణాలను డ్రైను కాలువలలో పూర్తి చేసామని వెల్లడించారు.డివిజన్ వ్యాప్తంగా దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టామని,వీదుల్లో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులను సూచించారు.పారిశుధ్య నిర్వహన పనులు ప్రతిరోజూ సక్రమంగా జరిగేలా,చెత్తసేకరణ వాహనాలకు మాత్రమే చెత్తను అందించేలా పర్యవేక్షించాలని సూచించారు.స్థానిక 33వ డివిజన్లో ఇంచార్జి మేఘనాథ్ సింగ్ మాట్లాడుతూ డివిజన్‌ను సందర్శించి,వివిధస్థానిక సమస్యలకు వెంటనే పరిష్కారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ స్థానిక నాయకులు అశోక్‌దాస్,నగర పాలక సంస్థ శానిటేషన్,ఇంజనీరింగ్ విభాగం,సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం



**నెల్లూరు అర్బన్, జనవరి27, ప్రభాతవార్త** రైతుల ప్రయోజనాలే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ఇటీవల జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే ఇందుకు నిదర్శనమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు.శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది.జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ,జిల్లాలో ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా3,4రోజుల్లోనే 80శాతం రాయితీతో విత్తనాలు పంపిణీ చేసి జిల్లా యంత్రాంగం,రైతాంగం అండగా నిలిచిందని ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తొలుత జిల్లాలో వ్యవసాయ,దాని అనుబంధ శాఖలైన ఉద్యానశాఖ,పశుసంవర్ధకశాఖ,మత్స్యశాఖ,ఇరిగేషన్,సహకార శాఖల ద్వారా రైతుల సంక్షేమానికి,అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల వివరాలను గత వ్యవసాయసలహా మండలి సమావేశంతో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై జిల్లా వ్యవసాయశాఖాధికారి సత్యనారాయణ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖాధికారి సత్యవాణి,జిల్ల ఉద్యానశాఖాధికారి ఎం.వి.సుబ్బారెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి మహేశ్వరుడు, జిల్లా సహాకారశాఖాధికారి సుధాభారతి,వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త వినీత,నాబార్డ్ డిడిఎం రవిసింగ్,ఏపీపిఐపిపిడి శ్రీనివాసులు,ఏపీ సీడ్స్ డిస్టిక్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, వ్యవసాయశాఖ ఏడీలు నర్సోజిరావు, శేషగిరి,ఇరిగేషన్,మత్స్యశాఖల అధికారులు, వ్యవసాయశాఖల అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు,జిల్లా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై ఆవుల సంచారం.. పొంచి ఉన్న ప్రమాదం



**మనుబోలు, జనవరి 27, ప్రభాతవార్త :** చెన్నై- కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై ఆవుల గుంపు సంచరిస్తుంది. ఈ ఆవుల సంచారంతో జాతీయ రహదారిపై ప్రమాదాలు పొంచిఉన్నాయి. గత సంవత్సరంగా కాగితాలపూరు రోడ్డు నుండి మనుబోలు వరకు ఈ ఆవుల మంద జాతీయ రహదారి పరిసరాలు, డివైడర్‌పైన సంచరిస్తూ రాత్రి వేళ నిద్రిస్తూ హడలెత్తిస్తున్నాయి. ఇటీవల కాలం స్థానిక కోదండరామపురం వైఎస్సార్ బొమ్మ వద్ద జాతీయ రహదారి డివైడర్‌పైనే రాత్రులు నిద్రిస్తున్నాయి. అటు ఇటు ఆవులు గుంపులు గుంపులుగా రోడ్డు దాటడం, తిరగడం, వేగంగా వెళ్లే వాహనాలకు పెద్ద సంకటంగా మారింది. రోడ్డుకు అడ్డంగా వస్తున్న ఆవులతో రాత్రి వేళ తరచూ ట్రాఫిక్ జామ్, చిన్న చిన్న ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఇవి ఎవరి ఆవులో తెలియక దేవుడికి వదిలేశారని, వీటిని ఎవరు మందలించడం లేదు. జాతీయ రహదారిపై హైవే సెక్యూరిటి సిబ్బంది వీటిని పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తుంది. వీటి ద్వారా పెద్ద ప్రమాదం సంభవించకమునుపే ఆవుల మందను జాతీయ రహదారికి దూరంగా తోలివేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గిరిజన మత్స్యకారులకు అండగా నిలుస్తా- ఆదాల



**నెల్లూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ పుణ్యక్షేత్రమైన పరాషహీద్ దర్గాలోని స్వర్ణాల చెరువులో 5 లక్షల చేప పిల్లలను పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి విడదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు చెరువుని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, చేపల వేట ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్న గిరిజన మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఆ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి అండగా నిలుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరి స్రవంతి, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మత్స్యశాఖ జాయింట్ డైరక్టర్ నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో సమస్యల వెల్లువ



**కలువాయి జనవరి 27 ప్రభాతవార్త :** కలువాయిలోని తహసిల్దారు కార్యలయం సమీపంలో శనివారం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రెవిన్యూ సదస్సును రాపూరు, సైదాపురం, కలువాయి మండల ప్రజలకు ఏర్పాటు చేశారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిధిగా వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదు రుమల్లి రాంకుమార్‌రెడ్డి పాల్గొనగా జిల్లా జాయింట్ కలెక్టర్ రూనంకి కూర్మనాద్‌కి రెవిన్యూ సమస్యలపై ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అర్జీలు అందజేశారు. ఈరెవిన్యూ సదస్సులో భూమి సమస్యలపై అదే విధంగా ప్రభుత్వం ఇటీవల నిర్వహిస్తున్న భూమి రీ సర్వే సమస్యలతోపాటు భూమి రీ సర్వేలో సమస్యలతోపాటు పలు సమస్యలు తీసుకొని వచ్చారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ కలెక్టర్ సంజానసింహ, ఆత్మకూరు ఆర్‌డిఒ మధులతతోపాటు రెవిన్యూ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి మండలంలోని పలు రెవిన్యూ సమస్యలపై జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి వైసిపి మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకట కృష్ణారెడ, జెసిఎస్ మండల కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కరటంపాడు జడ్పీ ఉన్నతపాఠశాలకు కంప్యూటర్ బహూకరణ




**ఆత్మకూరు ,జనవరి27,ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలం కరటంపాడు జడ్పీ ఉన్నతపాఠశాలకు 1990-91 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కంప్యూటర్‌ను బహూకరించారు. కరటంపాడు మాజీ ఎంపిటిసి సభ్యులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు చేతులమీదుగా కంప్యూటర్‌ను పాఠశాలకు అందజేశారు. పూర్వ విద్యార్థులు, స్థానికులు ఆయూబ్‌ఖాన్ ఫామిలీతోపాటు తన పాత మిత్రులు 10వ తరగతి విద్యార్థులైన గోగులపల్లి సురేష్‌బాబు , ఖాదర్‌ఖాన్, మహ్మద్‌ఖాన్ , సందాని, శ్రీలక్ష్మి , రమణమ్మ, శ్రీను, నాగేశ్వరరావుతో కూడిన మిత్ర బృందం హైస్కూల్లో వైభవంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఈకంప్యూటర్‌ను ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుల సమక్షంలో వారికి అందజేశారు. 1990-91 పూర్వ విద్యార్థుల తోడ్పాటును ఆదర్శంగా తీసుకొని ఈ ఉన్నతపాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని ఈసందర్భంగా గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదాతల సేవలు అభినందనీయం




**నెల్లూరు కార్పొరేషన్,జనవరి27,ప్రభాతవార్త :** ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతల సేవలు సదా అభినందనీయమని,వారిని ఆదర్శంగా తీసుకుని యువత దాతలుగా పేరు సాధించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ ఆకాంక్షించారు. స్థానిక రాజేంద్రనగర్ మహాలక్ష్మీ దేవాలయం సమీపంలో స్పందించే హృదయాలు సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ పాల్గొని స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణతో కలిసి రక్తదానశిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బాగంగా జాతిపిత మహాత్మాగాంధీ, ఫాదర్‌ఆఫ్‌బ్లడ్ డాక్టర్ .కార్ల్ ల్యాండ్‌స్టీనర్‌ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రక్తదానం పట్ల ప్రతిఒక్కరే అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమయానికి రక్తం అందక కొంతమంది ప్రాణాలు కొల్పోతున్నారని, రక్తదానం చేసే అలవాటును ప్రతిఒక్కరూ ఒక బాధ్యతగా భావించాలని కమిషనర్ సూచించారు. అనంతరం రక్తదాతలు అభినందించి వారికి ప్రశంసా పత్రాలను కమిషనర్ అందజేశారు. సేవా సంకల్పంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వహకుల కృషి ఎనలేనిదని కమిషనర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వహకులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# 4వ విడతల ఆసరా చెక్కు పంపిణీ

**అనుమసముద్రంపేట, జనవరి27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో శనివారం వైఎస్ఆర్ ఆసరా 4వ విడత చెక్కును ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పొదుపు మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సంబరాలకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డికి వైసిపి నాయకులు, అధికారులు , ప్రజా ప్రతినిధులు , మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట ఆలడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతి అక్కచెల్లెమ్మ ను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు 14రకాల పథకాలు అందజేశారని, ఈపథకాలు పొందేందుకు ఏ మహిళ ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో తెచ్చిన సంస్కరణల్లో ముఖ్యమైనవి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలేనని, ఈ వ్యవస్థలతో ప్రజలందరికీ లొక్క రూపాయి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందుకున్నారన్నారు. ప్రతి గ్రామంలో మార్పు జరుగుతుందని , సం క్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జగననన కోరుకుంటున్నట్లు 175కు 175 స్థానాలు విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఏఎస్‌పేట మండలానికి వైఎస్ఆర్ ఆసరా 4.71కోట్ల నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎంపిపి పద్మజారెడ్డి , స్థానిక సర్పంచ్ షేక్ జిలానీబాషా, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానిబాషా, జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి ,రాజవోలు సొసైటీ మాజీ చైర్మెన్ కాటంరెడ్డి నర్శింహారెడ్డి, సొసైటీ చైర్మెన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, అంబవరపు కోటిరెడ్డి, ఎంపిడిఒ భాస్కర్, నాయకులు , డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## గ్రూపు-1, గ్రూపు-2 ఉచిత శిక్షణకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**నెల్లూరు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త :** గ్రూపు-2, గ్రూపు-2 పరీక్షలకు హాజరయ్యే బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య తెలిపారు. నెల్లూరులోని తన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్-2023 గ్రూపు-1, గ్రూపు-2 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇస్తుందని, ఈ అవకాశాన్ని అర్హులైన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అభ్యర్థులు సద్వినియోగంచేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని బీసీ స్టడీ సర్కిల్‌లో గత డిసెంబర్ 27వ తేదీ నుండి గ్రూపు-2 అభ్యర్థులకు శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు గ్రూపు-2లో ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, వైజాగ్, కర్నూల్, అనంతపురం కేంద్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూపు-1లో కూడా శిక్షణ ఇస్తున్నారని ఆసక్తి కలిగిన అభ్యర్థులు నేరుగా అక్కడ దరఖాస్తులు చేసుకోవచ్చని లేని పక్షంలో జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయానికి అందజేస్తే ఆ దరఖాస్తులను ఆయా కేంద్రాలకు పంపడం జరుగుతుందన్నారు. నెల్లూరులో మాత్రం గ్రూపు-2 పరీక్షలకు మాత్రమే శిక్షణ ఇస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. బీసీ స్టడీ సర్కిల్‌లో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈస్టడీ సర్కిల్లో 9 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. అభ్యర్థులకు అందుబాటులో లైబ్రరీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజు అభ్యర్థులకు ప్రాక్టీస్, గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఆయనతెలిపారు. అలాగే వారానికి రెండు రోజులు ఉదయం నుంచి 9నుంచి రాత్రి 9వరకు మోడల్ పేపర్ టెస్టులను కూడా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులకు శిక్షణ కాలంలో స్టైఫండ్, బుక్స్ అలవెన్స్ సౌకర్యం కూడా ఉందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్దేశించిన బీసీ స్టడీ సర్కిల్ లేదా బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వారి కార్యాలయంలో సంప్రదించి తగిన సమాచారాన్ని తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. నెల్లూరులోని బీసీ స్టడీ సర్కిల్‌లో అభ్యర్థులు తమకు కావాల్సిన సమాచారం



తెలుసుకునేందుకు 08612338300 అది ల్యాండ్ నెంబర్‌కు సంప్రదించాలని ఆయన సూచించారు.

# వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం








**నెల్లూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త** నెల్లూరు నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో రాష్ట్ర అధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా విచ్చేసిన వైఎస్ షర్మిలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ షర్మిల రాకతో నెల్లూరు కాంగ్రెస్‌లో కొత్త జోష్ కనిపించింది. ఎన్నో ఏళ్లుగా వెలవెలబోతున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు చేవూరు దేవ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉనికి కోల్పోతున్న కాంగ్రెస్‌కు నూతన ఉత్తేజంగా రాజశేఖర్‌రెడ్డి బిడ్డ మన ముందుకు వచ్చిందని జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజశేఖర్‌రెడ్డి అభిమానులు ఆమె అండగా నిలవాలని కోరారు. జిల్లా ప్రజలకు అభివాదం తెలిపిన షర్మిల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రజలకు టీడీపీ పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటూ గ్రాఫిక్స్ చేసి చూపిస్తే మరో ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో మూడు ముక్కలాట ఆడిందని ఆమె ఎద్దేవ చేశారు. జగనన్న ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా నేను రాగానే తెస్తానన్నాడు. గెలిచాక ఆ ఊసే లేదని కనీసం రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పోలవరం పూర్తి చేయలేపోయాడని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితుల్లో జగనన్న లేడని ఆమె అన్నారు. బీజేపీకి ఆమె కొత్త అర్థం చెప్పారు. బి అంటే బాబు అని, జే అంటే జగన్ అని, పి అంటే పొనని బీజేపీ మూడు అక్షరాలకు వీళ్లు ముగ్గురు అమ్ముడుపోయారని ఆమె అన్నారు. రాష్ట్రంలో బీజేపీ లేకపోయినా వీళ్ళ ముగ్గురు ఉంటే బీజేపీ ఉన్నట్టే అని బీజేపీ వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దేశం రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఇకనైనా ప్రజలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌ని గెలుపించుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు సివి శేషారెడ్డి, నగర అధ్యక్షులు ఉడత వెంకటరావు, ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ జిల్లా అధ్యక్షులు నేలనూతలకి ఘనసన్మానం

**బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త:** విశాఖపట్టణంలో జరిగిన స్టేట్ ఈసీ మిటింగ్‌లో నెల్లూరు జిల్లా అన్నింటిలో ప్రధమస్థానం వచ్చిందని సన్మాన గ్రహీత నేలనూతల శ్రీదర్ తెలిపారు. అన్ని జిల్లాలో టీచర్స్‌డే శిక్షణా తరగతులు నిర్వహించడం, నియోజకవర్గ సమావేశాలు రెండు సార్లు జరపడం తదితర విషయాలలో నెల్లూరు జిల్లా అన్నింటింలో ముందు ఉన్నదని అందువల్ల స్టేట్ జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్‌ని సన్మానించడం జరిగింది.



## భూ దోపిడీకి సిద్ధమైన జగన్
## ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ధ్వజం

**నెల్లూరు జనవరి, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాలపైచిలుకు భూదోపిడీకి జగన్ మోహన్‌రెడ్డి సిద్ధమయ్యాడని మాజీమంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపాడు. శనివారం నెల్లూరు నగరంలోని వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో రా కదలి రా బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఇసుక, సిలికా, మైనింగ్ క్వాడ్జ్‌లను ఎక్కడా కనిపించకుండా తరలించేశాడని ఆనం ఆరోపించాడు. మరోపైపు చీప్‌లిక్కర్ ప్రజల ప్రాణాలు తీస్తూ, సొంత బ్రాండ్లు అమ్ముకుంటూ కోట్లకు కోట్లు దోచేస్తున్నారని, అంత దోచినా ధనదాహం తీరక వైసీపీ నాయకులు, ప్రధానంగా జగన్ ఇప్పుడు భూదోపిడీకీ శ్రీకారం చుట్టాడన్నాడు. 13 జిల్లాల్లో ఒకొక్క జిల్లా నుండి కనీసం 10వేల ఎకరాల ప్రభుత్వభూమిని రీసర్వేలో గుర్తించి, ల్యాండ్ పుల్లింగ్‌లో ఉంచాలని, ఆతరువాత ఆ భూమిని తాము ఇచ్చిన పేర్లపై పూర్తిహక్కులు కల్పిస్తూ బదలాయింపు పత్రాలు అందచేయాలని సీసీఎల్‌ఏను జగన్ ఆదేశించగా అందుకు భయపడి కొంతమంది, ఇంతపెద్ద దోపిడీని అడ్డుకోవాలని మరికొంతమంది ఐఏఎస్‌లు, సీనీయర్ అధికారులు ఆస్థానాల్లో ఉన్న అధికారులు ఆ పని తాము చేయలేమంటూ కొద్దిరోజులు సెలవుపై వెళ్ళగా, వారు తిరిగివచ్చేలోపే వారిని బదిలేచేశాడని



ఆరోపించాడు. ఆయా స్థానాల్లో తనకు కొమ్ముకాచే అవినీతి అధికారులను నియమించుకుని భూదోపిడికి సిద్ధమయ్యాడన్నారు. మరికొద్దిరోజుల్లో ఈ దోపిడీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు తనవద్ద పక్కా సమాచారం ఉందన్నాడు. జగన్‌కు వంతుపాడుతున్న ఐఏఎస్ అధికారులు ఇప్పటికే రీసర్వేపేరుతో సేకరించిన భూములను తమవద్ద ఉంచుకున్నారని ఆయన వెల్లడించాడు. ఎన్నికల కమిషన్ త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే నాలుగురోజుల ముందు జగన్ బినామీలపై పూర్తిహక్కులు కల్పించనున్నారని రామనారాయణరెడ్డి వివరించాడు. దీనిపై మీడియా తాహశీల్దార్లపై నిఘా ఉంచాలన్నారు. మీడియా తమవంతు సమాచారాన్ని సేకరించి, ఈ భూభాగోతాన్ని బట్టబయలు చేయకపోతే లక్ష 30వేల ఎకరాలు జగన్ డేగలా తన్నుకుపోతాడని ఆయన అన్నారు.

## మాలకొండలో తెదేపా నేతలు



వలేటివారిపాలెం జనవరి 27, ప్రభాతవార్త కందు కూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శని వారం సతీసమేతంగా మాలకొండ వచ్చారు. శ్రీ మా ల్యా ద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించారు .ఆల య ప్రధాన పూజారి గౌరీ వీరిచే ప్రత్యేకపూజలు చేయించారు.వీరివెంట తెదేపా యువనేత కామినేని అశోక్‌తోపాటు పలువురు ఉన్నారు.అదేవిధంగా పారిశ్రామికవేత్త అయిన మరో తెదేపా నాయకులు కోటపాటి జనార్దన్‌రావు సైతం స్వామివారిని ద ర్శిం చి ప్ర త్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.రానున్న ఎన్నికల దృష్ట్యా వీరంతా స్వామివారిని దర్శించుకోవడం గమనార్హం.

**ఆదాయం రూ.8.2లక్షలు:** భక్తుల సందర్శనతో స్వామివారికి సా ్వమి వారికి రూ.8,27,303లు మేర ఆదాయం సమకూరింది.అష్టోత్తర పూజల వలన రూ.6,400లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.25,7 60లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.30,950లు,వాహనపూజల వలన రూ.3,360లు, ప్రత్యేకదర్శనం రూ.2,10,300లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,400లు, రూముల అద్దెలు రూ.33, 670లు,కవర్లు అమ్మకం వలన రూ.5,400లు,అన్నదానం నిమిత్తం రూ.2,52,646లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,97,185లు,విరాళాలు వలన రూ.60,232లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, ఎస్సై మహేంద్రనాయక్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

కోవూరు,జనవరి 26ప్రభాతవార్త కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో పుష్యమాస శనివారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యాక్రమానికి ఉభయకర్తలుగా కొండయ్య, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్‌య కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## గీతాంజలి అధ్యాపకురాలికి డాక్టరేట్



**కోవూరు,జనవరి 26ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఎం. గాయత్రికి కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ డీయూడ్ యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందడం జరిగిందని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తలిపారు. ఈ మేరకు శనివారం కళాశాల ప్రాంగణంలో గాయత్రికి శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాథిమేటిక్స్ విభాగంలో నాన్ న్యూటునైన్ ఫ్లూయిడ్ ఫ్లోస్ ఓవర్ ఏ వేరెబుల్ స్ట్రచింగ్ షీట్ అనే అంశంపై గాయత్రికి డాక్టర్ ఆఫ్ పీహెచ్‌డీ రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, విభాగాధిపతులు, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ బిల్లులు నేడూ చెల్లించవచ్చు

**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం** నేడు ఆదివారం సెలవుదినం అయినా కూడా విద్యుత్ బకాయిలను చెల్లించవచ్చని, విద్యుత్ బకాయిలు కట్టించుకునే కేంద్రాలు అన్ని యథాతథంగా నడుస్తాయని ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

## చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలి

**వెంకటాచలం జనవరి 27 ప్రభాతవార్త** నేడు నెల్లూరులో జరిగే రా,,కదలి,,రా చంద్రబాబు నాయడు బహిరంగ సభను మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అదేశాలు మేరకు విజయవంతం చేయాలని వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి అదిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలి రావలని పిలునిచ్చారు.

## తిప్పలో వైఎస్ షర్మిలాకు ఘనస్వాగతం




**బిట్రగుంట, జనవరి 27 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలో శని వారం నెల్లూరు కార్యక్ర మంలో పాల్గొనేందుకు వెళ్తున్న పిసిసి అధ్యక్షు రాలు వైఎస్ షర్మిలాకు పిసిసి అధికార ప్రతినిధి ఎల్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టినందుకు తమ కెంతో ఆనందంగా వుందని మీ వెంటే నిలబడి పార్టీ ని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మం లో కావలి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు చింతాల వెంకట్రావు,పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ .కె.బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కావలి పట్టణ అధ్యక్షుడు అనుమాలశెట్టి వాసు, మై నార్టీ నేత ఎస్.కె.జహీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివాదం చేసి పార్టీ క్యాడర్‌లో నూతన ఉత్సా హాన్ని నింపారు.

## రా కదలి రా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**దుత్తలూరు,జనవరి27,ప్రభాతవార్త** దుత్తలూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు రా కదలి రా కార్యక్రమంపై మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 28వ తేదీ నెల్లూలో జరిగే రా కదలి రా కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారు.ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వివరిస్తారని తెలియజేశారు.నియోజకవర్గం నుండి 10వేల మంది హాజరైయ్యేలా నాయకులతో చర్చించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు,మాజీ జడ్పీటీసీ చిదర్ల మల్లికార్జున,జిల్లా విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి బత్తల శ్రీనివాసులు,క్లస్టర్ ఇంచార్జి వెంకట్‌రెడ్డి,యూనిట్ ఇంచార్జి కండ్లగుంట మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి ఘనసన్మానం



**ఉదయగిరి,జనవరి27,ప్రభాతవార్త** మండలంకేంద్రమైన ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ గణతంత్ర దినోత్సవం రోజున అవార్డును అందించడం జరిగింది.ఈ సందర్భంగా తహశీల్దార్‌ను వైసీపీ మండల కన్వీనర్ గాను గపెంటపల్లి ఓబుల్‌రెడ్డి తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డిని శాలువాకప్పి ఘణంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి విధినిర్వహణలో ఎలాంటి ఒత్తిడికి లొంగకుండాచట్టబద్ధంగా తాను పనిచేస్తూ తన తోటి సిబ్బందితో పనులు చేయించి ఏకకాలంలో ప్రభుత్వం నిర్ధేశించిన భూసర్వే,కొత్త పట్టాల మంజూరు,కొత్త ఓటర్ల లిస్టు,సచివాలయాల పర్యవేక్షణ తదితర అంశాల మీద ఏకాగ్రతతో పనిచేసి ఉన్నతాధికారులు ఇచ్చిన లక్ష్యాన్ని సాధించగలిగారని తెలిపారు.రాజకీయ నాయకులకు గానీ,ఎలాంటిఒత్తిడికి గానీ లొంగకుండా,పేదవాడి,లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా ఆయన పనిచేయడం,అందుకు ఆయనకు అవార్డు దక్కడం ఉదయగిరి ప్రజలకు గర్వకారణమని తెలిపారు.కార్యాలయానికి ఏ రైతు ఏ సమయంలో వచ్చినా అతని సమస్యను సానుకూలంగా విని సమస్య పరిష్కారానికి పూర్తి కృషిచేశారని,అందుకు ప్రభుత్వం ఆయనకు అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో ఇలాంటి అవార్డులు మరెన్నో పొంది ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉదయగిరి మండల ప్రజల తరుపున తామందరూ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇత్తడి రమణయ్య,షేక్.భాషా,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఎంపీపీ



**ఉదయగిరి,జనవరి27,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని స్త్రీశక్తి భవన్‌లో సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు మూలే పద్మజావినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో మండలంలోని పలు శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంపీపీ నిధులతోపాటు తనసొంత నిధులు కూడా వ్యచ్చింది అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలియజేశారు.ఉదయగిరి పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న మురుగుకాల్వను యుద్ధప్రాతిపదికన ఆధునీకరిస్తున్నామని,అలాగే గ్రామాల్లో కంపచెట్లును శుభ్రచేయించడం,రహదారులు ఏర్పాటు చేయడం లాంటి పనులను సొంతనిధులు వ్యచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.ప్రతిఒక్కరూ గ్రామాల్లో సదుపాయాలమీద పర్యవేక్షణజరిపి వాటికి తగిన అంచనాలు తయారు చేసినట్లుయితే అందుకు నిధులు వ్యచ్చించి పనులు మొదులుపెడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ,వైసీపీ నాయకులు మూలే వినయ్‌రెడ్డి,అక్కిభాస్కర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## చెరుకూరు ప్రభాకర్‌ని సత్కరించిన డాక్టర్ నాయుడు



**కావలి రూరల్, జనవరి 27 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సర్వాయపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌గా విశేష సేవలందించిన చెరు కూరు ప్రభాకర్‌రావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ యం.పెంచలయ్య, ఉప జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ బ్రిజితల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కావలి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ వైద్యశాలలో ప్రముఖ సర్జన్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావును డాక్టర్ ప్రభాకర్‌నాయుడు దుశ్శాలువ,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో చెరుకూరు ప్రభాకర్ సన్నిహితులు, మిత్రులు పాల్గొన్నారు.

## కోడిపందెం స్థావరాలపై పోలీసులు దాడులు

**కావలి, జనవరి 27 ప్రభాతవార్త** కావలి మండలం చెన్నాయపాళెం పెదపట్టపుపాళెం ప్రాంతంలో కోడి పందెం స్థావరంపై శనివారం కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్ పోలీస్ సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 8 మందిని పట్టుకున్నారు. ఒక కోడి, 8 వేల 100 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమాజంలో చెడు ప్రభావాలకు లోనుకాకుండా మంచిగా మెలగాలి



**కావలి, జనవరి 27 ప్రభాతవార్త** సమాజంలో ప్రతి ఒక్కరు చెడు ప్రభావాలకు లోనుకాకుండా హాయిగా జీవించాలని కావలికి కొత్తగా వచ్చిన అడిషినల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.విక్రమసిన్హా పిలుపునిచ్చారు. కావలి మండల లోక్‌అదాలత్ ఆధ్వర్యంలో కావలి సబ్‌జైలులో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. క్షణికావేశాలకు లోనై జైలు పాలు కావద్దన్నారు.ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, జైలు సూపరింటెండెంట్ చినసుబ్బయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు కేంద్రం నిధులు !



**కావలి, జనవరి 27 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని బిజెపి నేతలు తెలిపారు. కావలి పట్టణ వెంగళరావునగర్ సచివాలయ పరిధిలో శని వారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను బిజెపి నేతలు నిర్వహించారు. లబ్దిదారులతో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యంలు మాట్లాడారు. రాష్ట్రంలో అమలయ్యే ప్రతి సంక్షేమ పథకానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిధుల్ని విడుదల చేస్తుందన్నారు. పేదల జీవితాలలో మార్పు తెచ్చే ఈ పథకాల లబ్దిని ప్రతి ఒక్కరికి చేర్చడమే వికసిత్ భారత్ సంకల్ప యత్ర ప్రధాన లక్ష్యమన్నారు. అన్నదాతకు ఆలంబన, అక్కచెల్లెళ్ళ భద్రత, యువతకు ఉద్యోగం, ఉపాధి, అందరికి ఆయుష్మాన్ భారత్ పథకం, వైద్యం ప్రతి పేదల ఇళ్లకు చేరేలా ఉచిత వైద్యం మోడీ సంకల్పమన్నారు. కావలి పట్టణంలో జరిగే ప్రతి అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం కృషిలో భాగమేనన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, తాళ్ళూరి నవీన్‌కుమార్, ఫణిరాజ్, తూమాటి తిరుపతిస్వామి, కామినేని ఉదయలక్ష్మి, జలదంకి విజయ్‌కుమార్, మర్రిబోయిన అనిత, దేవళ్ళ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31వ తేదీ నారపరెడ్డి సీతారామరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభం




**మనుబోలు, జనవరి 27, ప్రభాతవార్త** మండలంలోని అక్కంపేట గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, వైకాపా యువనేత నారపరెడ్డి కిరణ్‌కుమార్ తన తండ్రి పేరుతో నిర్మించిన నారపరెడ్డి సీతారామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 31వ తేదీన ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పాఠశాల ముందు గ్రౌండ్ ఫ్లోరింగ్, పిల్లల ఆటలకు సంబంధించిన పరికరాలను బిగిస్తున్నారు. తన తండ్రి సీతారామిరెడ్డి పేరుతో నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అక్కంపేట యూపీ స్కూల్‌ను హైస్కూల్‌గా మార్చేశాడు. ఇదే ప్రయత్నంలో గ్రామానికి తూర్పుగా సచివాలయం పక్కన సుమారు నాలుగు ఎకరాల్లో ప్రభుత్వ హైస్కూల్‌కు తన తండ్రి పేరుతో భవనం నిర్మించడం విశేషం. ఇప్పటికే ఆ స్కూల్‌కి తన సొంత నిధులతో బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ హైస్కూల్ ప్రాంగణంలో అధునాతనంగా వాకింగ్ ట్రాక్, జిమ్, క్రికెట్ కోచింగ్‌కు కావాల్సిన సదుపాయాలను సమకూరుస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ఈనెల 31వ తేదీ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించేందుకు కిరణ్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇంటి పన్నుల వసూలు చేసిన వాలంటీర్లకు టేబుల్ ఫ్యాన్లు బహూకరణ



**ఉలవపాడు,జనవరి27,ప్రభాతవార్త** ఉలవపాడు మండలం భీమవరం గ్రామ పంచాయతీకి సంబంధించి ఇంటిపన్ను వసూళ్లలో నూటికి నూరుశాతం వసూలు చేసిన 8మంది వాలంటీర్లకు ప్రత్యేకంగా భీమవరం గ్రామపంచాయతీ తరుపున టేబుల్ ఫ్యాన్లను బహూకరించడం జరిగింది.అలాగే రెండవ,మూడవ బహుమతులను కూడా వాలంటీర్లకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భీమవరం గ్రామసర్పంచ్ మేడిద రాజమ్మ,ఉలవపాడు మండల అభివృద్ధి అధికారిణి ఎన్.విజయ,మండల వైయస్సార్‌సీపీ వైస్‌ప్రెసిడెంట్ దాసరి రమణయ్య,భీమవరం గ్రామ వైయస్సార్‌సీపీ నాయకులు చీమకుర్తి కృష్ణారెడ్డి,మేడిద నాగేశ్వరరావు,వార్డు మెంబర్లు,సచివాలయ సిబ్బంది,భీమవరం 1,2 సచివాలయాలకు సంబంధంచిన వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

**ఆత్మకూరు ,జనవరి27,ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌దక్షిణ ప్రాంత9 విద్యుత్ పంపిణీ సంస్థ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు ,రిటైల్ ధరలు 2024-25 నుండి 2028-29వరకు ప్రతిపాదించ. పంపిణీ వ్యాపారానికి ఆదాయ అవసరాలు , ధరలు తదితర వివారలతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా విశాఖపట్నం నుండి ఈనెల 29నుండి 31వ తేదీ వరకు ప్రజాభ్పిఆయ సేకరణ జరుగుతుందని ఆత్మకూరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో జరిగే ఈకార్యక్రమానికి ప్రజలు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాల్సిందిగా ఎపిఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.జనార్ధన్ తెలిపారు. విద్యుత్ సమస్యలపై జరిగే ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## మండల సర్వసభ్య సమావేశం



**వింజమూరు,జనవరి27,ప్రభాతవార్త** : వింజమూరు మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం మండ లాధ్యక్షులు ఇనగనూరి మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో అన్ని శాఖల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా జరిగిన అభివృద్ధిని సభలో తెలిపారు. సభ్యులు అడిగిన సమ స్యలకు సమాధానమిచ్చారు. కొందరు అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎఒ మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ చాంద్‌బాషా, ఎంపిటిసి సభ్యులు సుమలత, హైమావతి, ప్రసన్న,సాదం మౌనిక, దేగా వంశీ, ఉంటారత్నమ్మ, బుక్కాపురం సర ్పంచ్ చెరుకూరు రసూల్ ,కాటేపల్లి సర్పంచ్ విజయలక్ష్మి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పద్మవిభూషణ్ పురస్కారం పట్ల కొండా హర్షం

**వింజమూరు,జనవరి27,ప్రభాతవార్త** : మాజీ ఉపరాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన ముప్పవరపు వెంకయ్యనాయుడుకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూ షణ్ పురస్కారం ప్రకటించడం పట్ల ఆర్యవైశ్య ప్రముఖులు , కెజిఆర్‌విఎస్ ట్రస్ట్ ఫౌండర్ కొండా వెంకటప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో జ న్మించి విద్యార్థి నాయకుడిగా తిరిగి దేశ రాజధాని ఢిల్లీలో ఉపరాష్ట్రపతిగా పనిచేసిన నెల్లూరును మరువలేదన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రిగా గ్రామా లకు గ్రామీణ సడక్ యోజనా పథకంలో రహదారుల సౌకర్యం కోసం రహదారుల అనుసంధానం కోసం వెంకయ్యనాయుడు చేసిన కృషి మరువలేనిదన్నారు. రాజ్యసభ చైర్మెన్‌గా ఆర్టికల్ 370ని రద్దు ను సామ రస్యంగా అమలు చేసేందుకు వెంకయ్య కృషి ఎనలేనిదన్నారు. తెలుగు రాష్ట్రాలపైన ప్రత్యేకంగా నెల్లూరుపై ఎంతో ప్రేమతో కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను ప్రజలకు అందించారన్నారు. ప్రధాని నరేంద్రమోడి పద్మవిభూ షణ్ పురస్కారానికి వెంకయ్యనాయుడు పేరును ప్రతిపాదించడం అభినందనీయమన్నారు. ఉదయగిరి నియో జకవర్గ మాజీ శాసనసభ్యునిగా రాజకీయ ఆరంగేట్రం చేసి తెలుగుజాతి గౌరవం దేశ ప్రజల శ్రేయస్సుకోసం కృషి చేసిన వెంకయ్యనాయుడుకు దేశ రెండవ అత్యున్నత పురస్కారం అందుకోవడం తెలుగువారికి గర్వకారణమన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో జాతీయ కామధేను బీడింగ్ సెంటర్‌ను కొండాపురంలో మండలంలో ఏర్పాటు చేయడం, ఉదయగిరి, వింజమూరులో 50పడకల ఆసుపత్రుల నిర్మాణం తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాల ఏర్పాటుకు వెంకయ్యనాయుడు చేసిన సేవ మరువలేనిదన్నారు. వింజమూరు మండల ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రోడ్డు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

వింజమూరు ,జనవరి27,ప్రభాతవార్త : వింజమూరు - ఆత్మకూరు రహదారి అభివృద్ధి పనులకు ఆదివారం ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి భూమి పూజ ను నెల్లూరు పాళెం వద్ద నిర్వహిస్తారని మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా రహదారి మరమ్మత్తులకు గురై ఉందని సుమారు 7కిలోమీటర్ల మేర 9కోట్ల రూపాయల నిధులతో రహదారి అభివృద్ధి పనులు చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి వింజమూరు జడ్పీటిసి సభ్యులు, ఎంపిపి , సొసైటీ , ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు , మండల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు , కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## నేడు బోగోలులో వైసిపి సీనియర్ నేత సంతాప సభ

**బిట్రగుంట, జనవరి 27 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు పంచాయతీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నేత స్వర్గీయ టి.పెంచలయ్య సంతాప సభను నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్ తెలిపారు. దివంగత పెంచలయ్య అకాల మరణానికి చింతిస్తూ నిర్వహించే ఈ సంతాప సభలో పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మాలకొండలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

**వలేటివారిపాలెం జనవరి 27, ప్రభాత వార్త** మండలం లోని ప్రసిద్ద పుణ్య క్షేత్రమైన మాలకొండను శనివారం స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సందర్శిం చా రు. వేదపండితులు ఆధ్వర యంలో సుమారు 4 గంటలపాటు నిర్వహించే "శ్రీ నాం సిం హ సుద ర్శన హోమ ము"లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపం డి తులు ఆయ నను ఆశీర్వదించా రు. తదుపరి శ్రీలక్ష్మీ నరసిం హ స్వామి వా రిని దర్శించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం ఆయన అన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని పరిశీ లించారు. ఈ విషయమై ఆయన ఆలయ కమీషనర్ కె.బి. శ్రీనివాసరావుకి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో గుడ్లూరు సిఐ సుబ్బారా వు, వల టివారిపాలెం ఎస్సై మహేంద్రనాయక్







## మహిళల ఆశీర్వాదం జగన్‌మోహన్‌రెడ్డికే



**కోవూరు, జనవరి 26 ప్రభాతవార్త :** మహిళల ఆశీ ర్వాదం, ప్రజల దీవెనలు ఉన్నంత వరకు ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలోని రుక్మిణి కళ్యాణ మండపంలో శనివారం ఆసరా నాల్గవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా మానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా కరోనా మహమ్మారి సమయంలో సైతం ఏ పథకం కూడా ఆపకుండా అందజేసిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. గతంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు నాయుడు పొదుపు మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చకపోతే పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా పొదుపు గ్రూపుల ఖాతాలో కోట్లాది రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో 45,46 పొదుపు సంఘాల్లోని మహిళలకు 448 కోట్లు ఆరినథఖ భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. కేవలం కోవూరు మండలంలో 897 పొదుపు గ్రూపులకు ఈ నాలుగు విడతల్లో 27కోట్ల 15 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి దృష్టి పెట్టిన ఏకైక ప్రభుత్వం తమదే అన్నారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, వినూత్నంగా గారడి చేసే వారు మీ ముందుకు వస్తారని, వారు చెప్పే మాయమాటలను నమ్మవద్దన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాలనే చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఇంకా అనేక మంది బీజేపీతో కాంగ్రెస్‌తో మంతనాలు చేస్తున్నారన్నారు. అందరూ ఏకమైనా జగన్‌మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేరన్నారు. ప్రజల ఆశీర్వాదం, భగవంతుని ఆశీస్సులు, ప్రజల అండదండలు జగన్‌మోహన్‌రెడ్డికే ఉన్నాయని, మరలా ఈ రాష్ట్రానికి ఆయనే ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షాలు అన్ని ఒక్కటైనా జగన్‌మోహన్‌రెడ్డి సింహంగా.. సింగిల్‌గా వస్తార న్నారు. ఇటీవల రాజుపాలెంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మరలా పీఠం ఎక్కాలని కోరుతూ 60 మంది వేద పండితులతో రసలింగేశ్వర పాదరస లింగ పూజలను, లక్ష కొబ్బరికాయలు, లక్ష రుద్రాక్షలు, లక్ష బిల్వార్చనలు, లక్ష కుంకుమార్చన చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో లోక్‌సభకు పోటీ చేస్తు న్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ప్రజలు, మహిళలు ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం స్థానిక రుక్మిణి కళ్యాణ మండపంలో ప్రజా ప్రతినిధులు, అధికా రులు, పొదుపు మహిళలు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలవర్షం కురిపిం చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఓటుకు 3 వేలు ఇస్తారని, అవి తీసుకుని ఓటు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ పశు గణా భివృద్ధి సంస్థ చైర్మన్ విజయకుమార్, రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బా బురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీ కుమారి, ఏరి యా కోఆర్డినేటర్ లలిత, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, ఏపీఎం వెంక టస్వామి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నేతలు విజయ కుమార్, జగన్, రమణారెడ్డి, గాజుల మల్లికార్జున్ రావు, అల్లం రాజా, తహసీల్దార్ సీహెచ్ సుబ్బ య్య, ఎంపీడీవో శ్రీహరి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, సంఘమిత్ర పాలకవర్గం, సీసీలు రాము, సారీ, వసంత, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పై సూరా సంచలన వ్యాఖలు
## నాకుటుంబం ఉసురు తగులుతుంది



**బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త** పాతికేళ్ళు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచరుడుగా కొనసాగే....... నా సొంత తమ్ముడు అని చెప్పాడు. ఇప్పుడు చెడ్డయి పోయాను ... అందుకే సారాయి అమ్ము తునట్లు నాపైన సారా కేసు పెట్టించారని సూరా శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పంచేడు గ్రామంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు నేను ఒకటిన్నర సంవత్సరం నుండి పార్టీకి దూరంగా ఉంటున్నాను . ఏ పార్టీలో చేరలేదు. నేను ఎట్టబోతే మీకెందుకు అని సూరా ప్రశ్నించారు. నా ఇంట్లో 5 ఓట్లు ఉండేది నావల్ల మీకు ఎటువంటి నష్టం లేదు. మీ వెంట 15 వేల ఓట్లు తీసుకొనే వచ్చే టీం ఉంది నాగురించి మీకెందుకు అని ఆయన విమర్శించారు. నాకు కొన్ని విషయాలు నచ్చలేదు .నేను పార్టీకి దూరంగా ఉన్నాను. మీరు నాపైన అక్రమ కేసులు పెట్టాల్సిన అవసరం ఏమిటని అన్నారు. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నాను. ఇంతగొప్ప బహుమతి ఇస్తారని నాకు తెలియదు. మున్సిపల్ ఎన్నికలు పూర్తి అయిన నాటి నుండే నన్నుటార్గెట్ చేశారని ఆయన స్పష్టం చేశారు. ఇతర ప్రాంతం నుండి దిగుమతైన నాయకుడి చేత బుచ్చిరెడ్డిపాళెంలో రాజకీయాలు చేయిస్తు ఈసీనియర్లందర్ని రకరకాలుగా ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నన్ను 5 రోజులు జైలులో పెడితే నా భార్య బిడ్డలు పడ్డ బాద వా గోష్ట మీకు తప్పకుండా తగులుతుందని ఆయన కన్నీటి పర్యంతం ఆక్రోశం వెళ్ల బోశారు. బై ఎలక్షన్‌లో ఎమ్మెల్యేతో తిరిగి నందుకు నాపైన కేసులు పెట్టి 65 రోజులు నున్న నానా ఇబ్బందులు పెట్టారు. అప్పట్లో ఆనం వివేకానందరెడ్డి నున్న పార్టీలోకి రమ్మని ఆహ్వానించినా అన్నా ! నేను ప్రసన్నకుమార్‌రెడ్డితోనే ఉన్నాను ఆయన వెంటే కొనసాగుతాయని అన్ని చెప్పినందుకు నేను పడ్డ బాదలు అన్ని ఇన్ని కాదు. నాకు బెంగుళూరులో వంద ఎకరాలు ఉన్నాయని, హైదరాబాద్‌లో విల్లా ఉందని చెబితే వెంటనే నమ్మివేయడమేనా! నాకు నెల్లూరులో ఉండే ఇల్లు తప్ప ఎక్కడా లేవని నేను జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో ప్రమాణకం చేస్తా అందుకు మీరు సిద్దమా అని ఆయన ప్రశ్నించారు. బుచ్చిలో నాయకత్వం చేస్తున్న అంగవైకల్య నాయకుడు నాబిల్లులు ఆపమన్నాడు. అసలు నాబిల్లులు ఆపమనడానికి ఆయన ఎవ్వరు అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఆయన చేస్తున్న రాజకీయాలు గురించి తెలుసుకోండి. ఇప్పటికే నియోజకవర్గంలో చాలా మంది నాయకులు బయటకు వెళ్లిపోతున్నారు. జొన్నవాడ లో చైర్మన్ గత రెండు సంవత్సరాల నుండి వ్యవహారిస్తున్న తీరు ఆగ్రామ నాయకుల్ని అడగండి అని అన్నారు. అందరి గురించి నాకు తెలుసు, నేను బార్‌కోసం టెండర్లు వేసినప్పుడు ఎవ్వరెవరికి ఎంత డబ్బులు ఇచ్చింది చెబుతానని అన్నారు. నాపైన మీ ఇష్టం వచ్చినన్ని కేసులు పెట్టుకోండి జంకేదే లేదని అన్నారు. నేను నోరువిప్పి రోజుకొక ప్రెస్‌మీటు పెడితే ఒక్కొక్కరి చరిత్రలు బయటకు వస్తాయని అన్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ప్రజలందరు ఆదరిస్తున్నారంటే ఆయనతో నాయకులున్నా, పక్క పార్టీలోకి వెళ్లినా ఎవ్వరిపైన ఆయన కేసులు పెట్టే ఆనవాయితీ లేదని అన్నారు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మా ఇంటికి వచ్చారు నాతో మాట్లాడి వెళ్లింది వాస్తవమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట పంచేడు గ్రామస్తులు శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పలువురు పంచేడు గ్రామానికి చెందిన నాయకులున్నారు. బుచ్చిరెడ్డిపాళెం సిఐ హైమారావు చాల ఉత్సహంతో నా బారులోకి వచ్చి అక్కడ వున్నమందు కేసులు తీసుకొని వెళ్లి అవి బెల్ట్‌షాపులలో ఉన్నట్లు, నాపైన సారా కేసు పెట్టాడు. సిఐగారు ఈ పార్టీ ఎప్పుడు అధికారంలో వుండదు మీరు బ్రహ్మపడవద్దు, మీపైన త్వరలోనే హైకోర్టుని ఆశ్రయిస్తున్నాను .నాపైన మీరు పెట్టిన అక్రమ కేసులు అంతా నాకు తెలుసు అని ఆయన ఆవేశభరితంగా అన్నారు. నేను ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎంతో గౌరవించా.. ఆయన అంటే నాకు ఎంతో అభిమానం కాని ఆయన చెప్పుడు మాటలు విని నన్ను జైలుకి పంపించడం సరికాదని హితవు పలికారు. నేను జిల్లా స్దాయి రైతు విభాగం చైర్మన్‌ని నన్ను మండల పార్టీ కన్వీనర్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఇలాగే వుంటాయి అన్ని విషయాలు..

## వెలిగొండలలో దారితప్పిన పెంచల స్వామి భక్తులు


**పెంచలకోన(రాపూరు), జనవరి27 ప్రభాతవార్త** తమ ఇంటి ఇలవేల్పును దర్శించుకునేందుకు కాలినడకన రాపూ రు..చిట్వేలీ మధ్య వున్న కొండల మీదుగాపెంచలకోనకు వస్తున్న అన్నమయ్య జిల్లా, నందలూరు మండ లం, కోంపిపురంకు చెందిన ఎడు మంది యువకులుకొండలలో దరితప్పి పోయి అనెక ఇబ్బందులు పడ్డారు. తమ ఇలవేల్పును పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరిసంహస్వామిని దర్శించుకునేందుకు శుక్రవారం ఎడు మంది యువకులు వారి గ్రామం నుండి పాదయాత్రగా వెలిగొండల మీదుగాబయలు దేరారు. అయితే కొండలలో వారు దారి తెలుసుకోలేక దారి తప్పిపోయారు. దీంతో వారు అనేక అవస్థలు పడి కొండలలో ఒక ప్రాంతలో సెల్ సిగ్నల్ రావడంతో శనివారం ఉదయం 122కి కాల్ చేసి విషయం చెప్పడంతో ఆప్ర మత్తమైన రాపూరు ఎస్ఐ మాల్యాద్రీ, పారెస్ట్ రెంజర్ రవీంద్ర బాబు వారి సిబ్బందితో కలసి సెల్ సిగ్నల్ ఆధారంగా కొండలలో దట్టమైన అటవీ ప్రాంతంలో వున్న వారిని గుర్తించి వారికి తాగునీరు, ఆహారం అందించి వారిని సురక్షితంగా పెంచలకోనకు తీసుకు వచ్చారు. దీంతో వారు తమను క్షేమంగా తీసుకువచ్చిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి




**బిట్రగుంట, జనవరి 27 ప్రభాతవార్త** రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు గత సార్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సంబరాల కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మహిళలను మభ్యపెట్టి పొదుపు రుణాల్ని మాఫీ చేస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసం చేశాడన్నారు. గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని డ్వాక్రా మహిళలు నమ్మి అధికారం అప్పగించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ ఆసరా కింద 25 వేల 571 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారికి ఆర్థికంగా భరోసా కల్పించారన్నారు. పాత బకాయిలు అన్ని వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతమై అభివృద్ది చెందారన్నారు. బోగోలు మండలంలో నాల్గవ విడత 750 డ్వాక్రా సంఘాలకు 5.56 కోట్ల రూపాయలు వారి పొదుపు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పొదుపు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హేమంత్‌కుమార్, ఎండివో వెంకట సుబ్బారావు, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, ఎపియం నాగమణి, బోగోలు సర్పంచ్ పందిపాటి అనిత, వైసిపి సీనియర్ నేత తుమ్మల రమణయ్యనాయుడు, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, పలువురు సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నేతలు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్యకళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), జనవరి27 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యా ణోత్సవం శనివారంవైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహిం చారు. అనంతరం పూలాంగి సేవ, ప్రత్యేక పూజ లు, గోపూజ నిర్వహించారు. ఉదయం 9,30కి స్వామి వారి ఆస్ధానమండపంలో స్వామి వా రికి శ్రీదేవి, భూ దేవి అమ్మవార్లతో వేదపండితుల, వేదమంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా స్వామి, అమ్మ వార్లకళ్యాణం నిర్వ హించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం గిరిజనుల సాంప్రదాయ వాయిద్యాల నడుమ నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు ఊంజల్ సేవ నిర్వ హించారు. పెద్ద ఎత్తు నభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చినభక్తులకు స్వామి వారి దర్శనం, బోజన, వసతి ఏరాట్లను ఆలయ ఇన్‌చార్జ్ ఇఓ కె.జనార్ధన్ రెడ్డి, సిబ్బంది పర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ప్రతిభ చూపిన విద్యార్థినికి బంగారు పతకంతో సన్మానం



**కోవూరు, జనవరి 26 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశా లకు చెందిన పదవ విద్యార్థిని మొబీనా సుల్తానా ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో నియోజ కవ ర్గంలో ప్రథమ స్థానం సాధించింది. ఈ మేరకు ఆ విద్యార్థినిని శనివారం పాఠశాల సమావేశ మందిరంలో దివంగత రామచంద్రుని వెంకట రమణయ్య- అన్నపూర్ణమ్మ స్మారక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో రాచపూడి వెంకటరంగారావు స్మారక బహుమతి కింద ఆ విద్యార్థినికి సంస్థ నిర్వాహకులు రిటైర్డ్ న్యాయమూర్తి ఆర్. నిరంజన్ ఆధ్వర్యంలో రెండు గ్రాముల బంగారు పతకం, శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రానున్న పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రతి ఒక్కరికీ రెండు గ్రాముల బంగారు డాలర్‌ను ప్రోత్సాహక బహుమతిగా తమ సంస్థ ద్వారా అందజేస్తామని విద్యార్థినుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానాన్ని పొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఇటువంటి సామా జిక కార్యక్రమాలను తమ సంస్థ ద్వారా మూడు సంవత్సరాల నుంచి నిర్వ హిసున్నామని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. మాలకొండయ్య, ఆర్. ఉమా సుందరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తి నిరంజన్‌ను పాఠశాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి శాలువాతో సత్కరించారు.

## చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలి




**కోవూరు, జనవరి 26 ప్రభాతవార్త :** , ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు వీటికి సంబం ధించిన చట్టాలుపై పూర్తిస్థాయిలో అవగా హన చేసుకోవాలని సీఐడీ సీఐ ఏ. వెంక టేశ్వర్లు, అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సీఐడీ ఆధ్వ ర్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చట్టాలు, తది తర అంశాలపై అవ గా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అనేక సూచనలు, సలహాలు పొందుపరచడం జరిగిందన్నారు. అదేవి ధంగా వారి కొరకు ప్రభుత్వం అనేక చట్టాలను చేసిందని, వీటిపై వారిలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిం చేందుకే ఇటువంటి సదస్సులను జిల్లాలో అన్ని మండలాల్లో సీఐడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వర్గాల వారు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నార డిప్యూటీ తహసీల్దారు ఇలియాజ్ మాట్లాడుతూ ప్రభు త్వాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెడు తుందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనిఎస్టీ , ఎస్సీ ఏరియాలో ఎక్కడైనా దళితులు గాని, గిరిజనులు గాని ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా వారికి ఏమైనా సమ స్యలు ఉన్నాయా అలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ తహసీల్ధారు సూచిం చారు. వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకొటామన్నారు. ఎక్కడైనా దళితులు, గిరిజనులు గాని వివక్షతకు గురవుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు . ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, సంక్షేమాధికారులు వెంకట్రావు, పద్మ, సుప్రజ, సీఐడీ ఎస్సైలు షాజహాన్, మౌనుషాతో పాటు రాఘవేంద్ర, శ్రీనివాసులు, ఉన్నారు.

## చంద్రబాబు సభకు తరలిరండి

**సీతారామపురం జనవరి 27 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఆదేశాల మేరకు 28 వ తేది ఆదివారం తెలుగుదేశం పార్టీ అద్యక్షులు నారాచంద్ర బాబునాయుడు నెల్లూరులో నిర్వహిస్తున్న రా కదలిరా కార్యక్రమానికి సీతారా మ పురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తరలిరావాలని మండల టిడిపి సీనియర్‌నాయకులు చింతల శ్రీను పిలుపునిచ్చారు.